అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 10 నవంబర్ 2025 పేజీలు : 04

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 09 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు...నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్ అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తమది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం

- రెవెన్యూ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం..
- ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించి రెవెన్యూ క్రీడలకు ప్రోత్సహించాం
- తమ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వం
- శరవేగంగా అనంతపురం జిల్లా అభివృద్ధి చెందుతోంది
- రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న రెవిన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 09 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్క్ృతిక ఉత్సవముల ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్ర ఎస్.సవిత, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, అంతర్జాతీయ బ్యాట్మింటన్ క్రీడాకారుడు కిదంబి శ్రీకాంత్, అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ క్రీడల వల్ల ఆరోగ్యపరంగా మంచి జరుగుతుందని, తమ ప్రభుత్వం నిధులు కేటాయించి ఈ క్రీడల నిర్వహణను ప్రోత్సహించిందన్నారు. తమది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని, ఉద్యోగులు బాగుండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అందరూ ఆరోగ్యంగా, క్షేమంగా ఉండాలనేది తమ లక్ష్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశారని, సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఉద్యోగులంతా టీం వర్క్ గా పని చేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను కూడా టీం వర్క్ గా పని చేసి ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, తామంతా కూడా టీం వర్క్ గా పని చేస్తున్నామని, దాంతో రాష్ట్రానికి 11 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. భూ సమస్యలను పరిష్కారం రెవెన్యూ శాఖ ద్వారానే జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వంలో తొందరపాటుతనంతో రీ సర్వే చేయడం జరిగిందని, 41 రోజులపాటు జరిగే ప్రక్రియను కేవలం 15 రోజుల్లో చేశారని, తమ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చాక గ్రామసభలను పెట్టడం జరిగిందని, రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి 99 శాతం సమస్యలను పరిష్కరించామన్నారు. అర్జీదారులకు సమస్యలు ఎందుకు వస్తున్నాయో అర్థమయ్యేలా చక్కగా చెబితే పిజిఆర్ఎస్ రావన్నారు. గత ఐదేళ్ల కాలంలో రెవెన్యూ శాఖకు చెడ్డ పేరు వచ్చిందని, అందరూ కలిసి ప్రక్షాళన చేపట్టి సుపరిపాలన అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ క్రీడలకు జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు అద్భుతమైన ఏర్పాట్లను, సహకారాన్ని అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఇది ఉద్యోగుల ప్రభుత్వం అని, సమాజాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ చాలా ఆనందంగా ఉంది. ప్రజలకు, ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేది రెవెన్యూ శాఖ అని అన్నారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఎంతో పెద్దఎత్తున రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలను నిర్వహించడం జరిగిందని, రెవెన్యూ ఉద్యోగులకు క్రీడల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములను ఇక్కడ నిర్వహించడం అనంతపురం జిల్లా అదృష్టమన్నారు. అనంతరం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ 3 రోజులుగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడం చాలా సంతోషమన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి రెవెన్యూ పోటీలకు అనంతపురం వేదిక కావడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం పట్ల చాలా సంతోషంగా ఉంది. రెవెన్యూ శాఖలో చాలా కాలం ఒత్తిడితో పని చేస్తుంటారని, ఇక్కడ వచ్చిన ఈ స్ఫూర్తిని తీసుకుని రాబోయే కాలంలో క్రీడలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ క్రీడల్లో స్ఫూర్తితో పాల్గొన్న రెవెన్యూ ఉద్యోగులు మంచి జ్ఞాపకాలను తీసుకెళుతున్నారన్నారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వానికి బ్యాక్ బోన్ అని, ఉద్యోగులు ప్రతి రోజు అరగంట ఫిజికల్ ఫిట్నెస్, మెంటల్ ఫిట్నెస్, యోగా కోసం సమయం కేటాయించాలన్నారు. ..అర్జున అవార్డు గ్రహీత, అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందకరమన్నారు. మీరు రోజు క్రీడలు ఉత్సహంతో ఆడాలని, అదే వారి ఆరోగ్యానికి ఉపయోగపడుతుందన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ బ్యాట్మింటన్ క్రీడాకారుడు కిదంబి శ్రీకాంత్ మాట్లాడుతూ తనను రెవెన్యూలో భాగం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్క్ృతిక ఉత్సవములను అద్భుతంగా నిర్వహించామన్నారు. అనంతరం రెవెన్యూ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు మంత్రులు బహుమతులను, మొమెంటో, పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రవీంద్రరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఆర్డీఓలు కేశవ నాయుడు, ఆనంద్ కుమార్, ఏబీవీఎస్బి శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, మల్లికార్జున రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జున, రమేష్ రెడ్డి, తిప్పేనాయక్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ సంజీవరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర విఆర్ఓల సంఘం అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షుడు పి.లక్ష్మయ్య, మీడియా ఇంచార్జి మునివేలు, డిఎస్డీఓ మంజుల, రెవెన్యూ ఉద్యోగులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాటుపట్టి క్రికెట్ ఆడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

బ్యాటుపట్టి క్రికెట్ ఆడుతున్న మంత్రి సబిత

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక శాఖ మంత్రి పైయ్యావుల కేశవ్ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితమ్మ , ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ ,పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి , జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

పచ్చని నేతకు... నకిలీ ఖాకీల కుచ్చు "టోపి" కి యత్నం

- కడప క్రైమ్ పోలీసులమంటూ కమ్మవారిపల్లెలో చొరబడ్డ నకిలీలు - దొంగలు అమ్మిన సెల్ ఫోన్ మీరు కొన్నారు మాకు ఇచ్చేయండి
- లోకల్ పోలీసుల పేరు చెప్పగానే హుడాయించిన వైనం - షాక్ కు గురై తెరుకున్న జనం - గోరంట్ల మండలంలో చోటు చేసుకున్న ఘటన

పోలీసుల మంటూ వచ్చిన వ్యక్తి ఫోటో



గోరంట్ల నవంబర్ 9 ప్రభాతవార్త

డబ్బు సంపాదన లక్ష్యంగా చేసుకున్న కొందరు వ్యక్తులు ఆఖరికి అవాయక ప్రజలను వెనాగించేందుకు ఏకంగా క్రైమ్ బ్రాంచ్ పోలీసుల అవతారం ఎత్తి ఏకంగా అధికార పార్టీకి చెందిన ఓ టిడిపి నేత ఇంటికెళ్లి ఇటీవల మీరు కొనుగోలు చేసిన సెల్ ఫోన్ ఓ దొంగ నుంచి కొనుగోలు చేశారని మేము కడప క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని హంగామా చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇలాంటి సంఘటనే గోరంట్ల మండలంలోని కోట కమ్మవారి పల్లి గ్రామంలో గత రెండు రోజుల క్రితం చోటుచేసుకుంది. వివరాల్లో కెళితే గత రెండు రోజుల క్రితం కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేత మాజీ డీలర్ శేఖర్ ఇటీవల ఆన్లైన్ ద్వారా ఒక మొబైల్ కొనుగోలు చేశారు.అయితే ఆ సమాచారాన్ని సేకరించుకున్న ఇద్దరు వ్యక్తులు శేఖర్ నివాసం వద్దకు వచ్చి శేఖర్ ఇంట్లో లేని సందర్భంలో అయన భార్యతో మాట్లాడుతూ మీరు కొనుగోలు చేసిన మొబైల్ దొంగల నుంచి కొన్నారని వెంటనే వెనక్కి ఇవ్వాలని లేనిపక్షంలో మీపై కేసు నమోదు చేస్తామని చెప్పినట్లు తెలిపారు. అయితే ఈ విషయాన్ని శేఖర్ భార్య గోరంటలో ఉన్న శేఖర్ కు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటాహుటిన కమ్మవారి పల్లి గ్రామంలోని తన ఇంటి వద్దకు చేరుకున్నాడు. అయితే అప్పుడు కూడా మేము క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఎలాంటి జంకు లేకుండా ఆ కుటుంబ సభ్యులతో అసలు పోలీసు లాగానే వ్యవహరించారని అయితే మేము కొనుక్కున్న మొబైల్ ఆన్లైన్ ద్వారానే తీసుకున్నామని అందుకు సంబంధించిన బిల్లులు కూడా ఉన్నాయని చెప్పినప్పటికీ వారు ససేమిరా అన్నట్లు తెలిపారు. అయితే ఈ సమయంలో పోలీసులు పేరుతో వచ్చిన ఆ వ్యక్తులు ఒకసారి మా కడప సిఐ గారితో మాట్లాడాలని శేఖర్ కు సూచించడం వారి మొబైల్ నుంచి ఫోన్ కలిపి మాట్లాడించారని అయితే అటువైపు మాట్లాడిన వ్యక్తి నేను సీఐనని ఇప్పటివరకు ఈ కేసు నా కంట్రోల్ ఉందని నేను అనుకుంటే మీతో తప్పించగలనని వెంటనే మీ దగ్గర ఉన్న మొబైల్ ను అక్కడికి వచ్చిన వారికి ఇచ్చేయాలని సలహా ఇచ్చినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో మేము కొనుక్కున్న మొబైల్ లో మొత్తం మా పర్సనల్ డాటా ఫీడ్ అయి ఉందని ఆఖరికి అవసరమైతే డబ్బులు చెల్లిస్తామని బాధితులు శేఖర్ పోలీసులు చెపితే అక్కడికి వచ్చిన పోలీసులు లాంటి వ్యక్తులు మరో వ్యక్తికి ఫోన్ చేసి ఇతనే ఆ మొబైల్ ఓనర్ అని నమ్మ పలికి ఆయనతో సైతం మాట్లాడించారని అప్పుడు సైతం మాట్లాడని వ్యక్తి నాకు డబ్బులు వద్దు, నా మొబైల్ నాకు కావాలి అని చెప్పినట్లు తెలిపారు. అయితే ఆఖరికి టిడిపి నేత శేఖర్ మా మొబైల్ మీకు ఇవ్వాలంటే గోరంట్ల పోలీస్స్టేషన్కు వస్తే అక్కడ స్థానిక పోలీసులు సమక్షంలో మీకు అప్పగిస్తామని దిగేసి చెప్పడంతో దిక్కు తెలియనివ్యక్తులు సరే అని చెప్పినట్లు తెలిపారు. అనంతరం టిడిపి నేత శేఖర్ ద్విచక్రనంలోనే గోరంట్ల వరకు వచ్చి పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్దామని చెప్పగానే అక్కడి నుంచి కూడా ఇచ్చినట్లు బాధితుడు శేఖర్ తెలిపారు. పోలీసులు పేరుతో వచ్చినవాళ్లు స్థానిక పోలీస్ స్టేషన్ పేరు చెప్పగానే హుఇంచారంటే బిల్లు నిజంగా పోలీసులు పేరుతో వచ్చిన మోసగాళ్లుగా నిర్ధారించుకున్నట్లు ఆయన తెలిపారు.గ్రామాల్లోకి వచ్చి ఈ తరహాలో ఎవరైనా వ్యవహరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాంటి వ్యక్తుల భార్యని ఎవరూ పడి మేము విలువైన వస్తువులు ఇవ్వకూడదని బాధితుడు టిడిపి నేత శేఖర్ తెలిపాడు.

రాయదుర్గం అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి

భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

రాయదుర్గం నవంబర్ 09ప్రభాతవార్త

వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి నిర్విర్నామగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలోని 11వ వార్డులో కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... తనపై విశ్వాసంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంతాభివృద్ధికి తనకు అవకాశం కల్పించారన్నారు. ఆయన ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నానన్నారు. ప్రజల అభిమతానికి, మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళతానన్నారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చి సహకరించాలన్నారు. ఇతర ప్రాంతాలకు ఏ విధంగాను తీసుకొని విధంగా వెనకబడ్డ రాయదుర్గం అభివృద్ధి చెందాలన్నది తన అభిమతమన్నారు. ప్రభుత్వాన్నీ విపరీతమైన ఆర్థిక సమస్యలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయన్నారు. ఒకటో తేదీ వస్తోందంటే రాష్ట్ర ఆర్థిక మంత్రికి నిద్ర రావడం కష్టమవుతుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కూడా అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. 2014 19 లో ప్రారంభించి తర్వాత వైకాపా ప్రభుత్వంలో నిరాదరణ, నిర్లక్ష్యానికి గురైన అనేక పనులను తిరిగి పునః ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. బైరవాణి తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల తరలింపుకు నిర్దేశించిన ప్రాజెక్టును కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుతో కలిసి ఇటీవల ప్రారంభించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఆలయాల అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా మురడి, నేమకల్లు ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు పశుపతి నాథ స్వామి ఆలయం, దశ భుజ గణపతి ఆలయం, శివాలయం ఇతరాత్ర చారిత్రక క్షేత్రాల అభివృద్ధి పరుస్తున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వంపై ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై నమ్మకం, విశ్వాసంతో పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్నారన్నారు. రాయదుర్గంలో రూ.వెయ్యి కోట్ల వ్యయంతో రెండు స్టీలు పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. త్వరలో వీటిని ప్రారంభించే అవకాశం ఉందన్నారు. అలాగే భారీ టెక్స్ టైల్ పరిశ్రమ తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలియజేశారు. ఐదేళ్లలో కనీసం 5,000 మంది యువతి యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది తన లక్ష్యమని కాలవ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, పద్మశాలి డైరెక్టర్ పోరాల్ల పురుషోత్తం, యాల్పుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ-శక్తి పథకం విజయంలో ఆర్టీసి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

- విధులకు వెళ్లాలంటే కండక్టర్లు, డ్రైవర్లు భయాందోళనకు గురౌతున్నారు
-ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పులిశెట్టి దామోదరరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పులిశెట్టి దామోదరరావు, వేదకపై రీజనల్ నాయకులు

అనంతపురం నవంబరు09 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్త్రీ-శక్తి పథకం విజయవంతం చేసేందుకు ఆర్టీసిలో పనిచేస్తున్న వి.సి అండ్ యం.డి నుంచి ఉన్నతాధికారులతో పాటు సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నామని దీంతో ప్రభుత్వానికి మంచిపేరు తెస్తుందని అయితే సిబ్బందికి ఎదురు అయ్యే సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పులిశెట్ట దామోదరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం లో అనంతపరం జిల్లా ఏపిటిటిడి (ఆర్టీసి) ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన యూనియన్ రీజనల్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు పులిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ప్రధానం స్త్రీశక్తి పథకంలో అమలులో కండక్టర్లు, డ్రైవర్లు ఎందుర్కొంటున్న సమస్యపై రాష్ట్ర కమిటి తరపున వినతి పత్రం అందజేశామని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నాడు. అలాగే పదోన్నతులపై డివిజన్ స్థాయి సీనియార్టీలో వున్న సమస్యలను పరిష్కరించి, అర్హులైనవారందరికి పదోన్నతులు కల్పించాలని, స్త్రీ శక్తి పథకం అమలు చేయకముందే పథకం విజయవంతంగా కొనసాగాలంటే కనీసం 3వేల బస్సులు అవసరమని తెలిపామనా న్నాడు. అలాగే ప్రస్తుతం ఖాళీగా వున్న 10వేల ఉద్యోగాలను భర్తీ చేయాలన్నాడు. అయితే ఇప్పటివరకు బస్సులు పెంచకుండా, ఖాళీలు భర్తీ చేయకుండా పాత బస్సులు, పాత సిబ్బందితోనే ఈ స్త్రీ శక్తి పథకం నడుపుతుండడం వల్ల ఆర్టీసి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నాడు. ఈపథకం అమలు అవుతున్న బస్సుల డ్యూటీలకు వెళ్లాలంటే కండక్టర్లు, డ్రైవర్లు భయపడే పరిస్థితి నెలకొందన్నాడు. ఇలాంటి పరిస్థితిల్లో తనిఖీ అధికారులు రాస్తున్న కేసులపై వాస్తవ పరిస్థితులను బేరీజు వేసుకోకుండా సస్పెండ్లు చేసే విధానాన్ని మానుకోవాలన్నాడు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు ప్రవేశపెట్టకపోవడం వల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నాడు. ఈసమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఖాన్, జోనల్ వర్కింగ్ అధ్యక్షుడు ఎం.రామాంజినేయులు, జోనల్ నాయకులు కె.కొండయ్య, రీజనల్ కోశాధికారి రామకృష్ణ, రీజనల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, చీఫ్ ఉపాధ్యక్షుడు ఓబులరత్నం, రీజనల్ నాయకులు పి.ఎస్.ఏ.ఖాన్, కె.కల్లప్పతో పాటు ఏడు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 09-11-2025 PM 11:06 Page 1

వైఎస్ఆర్‌సిపి ప్రజా ఉద్యమం విజయవంతం చేయండి

పోస్టర్లను విడుదల చేస్తున్న మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు

బెలుగుప్ప, నవంబర్ 9 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో ఆదివారం వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ మచ్చన్న, బిసి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ ప్రజా ఉద్యమంను విజయవంతం చేయాలని పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉరవకొండ నియోజకవర్గంలో ఐదు మండలాల నుంచి వైఎస్ఆర్‌సిపి నాయకులు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై కోటి సంతకాలు సేకరణ ప్రజా మద్దతుపై అవగాహన కార్యక్రమం ప్రభుత్వ వ్యతిరేకతతో ప్రజా మద్దతు కూడగట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు తిప్పేస్వామి, ప్రసాద్, సుంక్లానాయక్, తిప్పేస్వామినాయక్, పాతన్న, చెక్కె తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరేహాళ్ నవంబరు 9 ప్రభాతవార్త

నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను దీవించారు. ఆదివారం అయన ఆ సంక్షేమ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలసి రాయదుర్గం పట్టణంలోని శాంతి నగర్ లో నిర్వహించిన నరసింహయ్య వారి పెండ్లి పిలుపు మేరకు అంపమ్మ, వెంకటేశులు ఆహ్వానం తో నూతన వధూవరులు విజయలక్ష్మి, ప్రేమ్ కుమార్ లను ఆశీర్వదించారు. అనంతరం గుమ్మగట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామానికి చెందిన పెద్దసూరయ్య వారి పెండ్లి పిలుపుమేరకు పాలనాయక, మారెక్క దంపతుల ఆహ్వానంతో సిరిగేదొడ్డిలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు శైలజ, లక్ష్మీపతి లకు తమ ఆశీస్సులు అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్లు బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, ఉపకార్యదర్శి గంగాధర, సభ్యులు సిద్ధలింగప్ప, హనుమంతు, తిప్పేరుద్ర, పైగేరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురుబ గురుమాల్ శ్రీనివాసులు, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

కార్మికులకు మూడు నెలలుగా జీతాలు బందు

- పస్తులు ఉంటున్న కార్మికులు - మాత్రలు అమ్ముకుంటున్న సర్పంచ్ - పట్టించుకోని అధికారులు

మాట్లాడుతున్న సిపిఐ కార్మదర్శి గౌస్ పీరు

కనేకల్లు నవంబర్ 09 ప్రభాతవార్త

కనేకల్లు మండల మేజర్ గ్రామపంచాయతీలో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలు జీతాలు ఇవ్వకుండా అధికారులు ముప్పు తిప్పులు పెడుతున్నారని దీనివలన తమ ఇంటిలో పిల్లలకు ఏం పెట్టాలని పస్తులుఉండవని వస్తుంది దీని మీద సిపిఐ మండల కార్యదర్శి గౌస్ పేరు స్పందిస్తూ ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ మూడు నాలుగు నెలలు గడుస్తున్న జీతాలు ఇవ్వకపోతే వాళ్ల కుటుంబం ఏమి పెట్టి పోషించాలని ప్రశ్నించారు. లక్షలకు లక్షలు రూపాయలు ఒకటో తారీకు వస్తానే అధికారుల జీతం చేసుకుంటున్నారు కదా మరి కార్మికులకు జీతాలు ఇవ్వకుంటే ఎలా అర్థం కాదా అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీకి నిధులు ఇస్తున్నాము పంచాయతీ అభివృద్ధి పరుస్తామంటూ గొప్పలు చెబుతున్నారు తప్ప కనీసం కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి పంచాయతీలలో దాపరించింది అన్నారు. మేజర్ గ్రామ సర్పంచ్ పట్టి పట్టినట్లు సొంత వ్యాపారంలో బిజీగా ఉంది సర్పంచు పంచాయతీ కార్యాలయానికి వస్తే కదా పారిశుద్ధ కార్మికులు సమస్యలు తెలిసేది కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన చేసి వారికి అందిస్తామన్నారు. పొట్టకూటి కోసం పారిశుద్ధ కార్మికులు చాలీచాలని జీతాలతో డ్రైనేజీలు రోడ్లు తదితర ప్రదేశాలన్నీ పరిశుద్ధంగా చేస్తున్నారు ఒక్కరోజు వాళ్లు పని చేయకపోతే గ్రామం ఎలా ఉంటుందో మనకు తెలియదు కాదు అధికారులు స్పందించి ప్రతి నెల సక్రమంగా వాళ్లకు జీతాలు అందేలా చూడాలని సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

ఘనంగా గౌరీదేవి ఉత్సవాలు

కనేకల్లు నవంబర్ 9 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా గజగౌరీఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సిద్ధప్ప గుడి దగ్గర మరియు లిటిల్ ఏంజెల్ స్కూల్ దగ్గర రామనగర్ భద్ర ప్రాంతాల మండపాలలో వెలిసిన గజ గౌరీ దేవికి శనివారం నుండి ప్రత్యేక పూజ నిర్వహించారు గజ గౌరీ దేవికి పిల్లలు పెద్దలు పెద్ద సంఖ్యలో చక్కెర హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊడే గోళం బ్రహ్మసముద్రం నాగేపల్లి కలేకుర్తి తదితర గ్రామాలలో గౌరీ పూజలు నిర్వహించారు. అమ్మవారిని ట్రాక్టర్ పై ప్రత్యేకంగా అలంకరించి ప్రధాన వీధుల గుండా మేల తాళాలతో పట్లతో ఊరేగిస్తూ శ్రీ చిక్కనేశ్వర ఒడియా చెరువు కాలవనందు నిమర్జనం గావించారు.

గౌరీ దేవుని ఊరేగిస్తున్న దృశ్యం

రమణీయం.. శ్రీరంగనాథుని బ్రహ్మరథోత్సవం

హిందూపురం నవంబర్ 9 ప్రభాతవార్త

దేవత మూర్తులతో చైర్మన్ రమేష్ తదితరులు

దేవ దేవుడు శ్రీరంగనాథుని బ్రహ్మరథోత్సవ వేడుకలు ఆదివారం రమణీయంగా జరిగాయి. పట్టణంలో ప్రసిద్ధి చెందిన గుడ్డం శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో కీలక ఘట్టం రథోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథస్వామి ఉత్సవ మూర్తులను భక్తిశ్రద్ధల మధ్య గోవింద నామస్మరణ చేస్తూ రథంపై అధిష్టింపజేశారు. తదుపరి ప్రజలు గోవిందా.. గోవిందా అంటూ రథాన్ని లాగారు. మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ జేపీకే రాము, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు రాజ్యలక్ష్మి మోహన్, ఎన్జీవో నాయకులు జమ్మన్న, నరసింహులు మొదలగువారు పాల్గొన్నారు. తదుపరి భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

రథోత్సవం దృశ్యం

విద్యతోనే సమాజంలో గౌరవం

ప్రసంగిస్తున్న అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి శైలజ

హిందూపురం టౌన్ నవంబర్ 09 ప్రభాతవార్త

విద్యతోనే సమాజంలో గౌరవంతో పాటు అభివృద్ధి సాధ్యమని అడిషనల్ డిస్ట్రిక్ జడ్జ్, మండల లీగల్ సర్వీస్ కమిటీ అధ్యక్షురాలు శైలజ అన్నారు. ఆదివారం జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా హిందూపురం పట్టణంలోని ఎస్సీ హాస్టల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో శైలజాతోపాటు హిందూపురం ప్రత్యేక న్యాయమూర్తి రామయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో లక్ష్యాలను ఎంచుకొని చదవాలని అన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని తెలిపారు. అదేవిధంగా పోక్సో యాక్ట్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం సహాయ సాంఘిక సంక్షేమ అధికారి నరసింహారావు, వసతి గృహ సంక్షేమ అధికారి వీరనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరును సన్మానిస్తున్న దృశ్యం

మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా కార్యదర్శిగా శంకర్

హిందూపురం నవంబర్ 09 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య సత్యసాయి జిల్లా అదనపు కార్యదర్శిగా హిందూపురం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆదివారం హిందూపురం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కార్యదర్శిగా ఎంపికైన శంకరును సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ కు పలువురు అధికారులు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

కాలువ స్థలం...కబ్జా!

కంబదూరు, నవంబర్ 9, ప్రభాతవార్త

కాలువ స్థలాన్ని మట్టితో కప్పేసిన దృశ్యం

భూములు ధరలకు రెక్కలు రావడంతో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్రమార్కులు రంగంలోకి దిగుతున్నారు. కంబదూరు మండలం ములకనూరు గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి కల్వర్టు కింద ఉన్న కాలువ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి ఆక్రమిస్తూన్నారని గ్రామస్తులు వాపోతున్నారు. భూమి సదును పేరుతో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై పలువురు గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఆక్రమణకు గురైన కాలువ స్థలం రైల్వే బ్రిడ్జి క్రింది భాగాన ఉండటం గమనార్హం. కాలువ స్థలాన్ని మట్టితో కప్పేయడంతో వర్షాల ప్రభావానికి ప్రధాన రహదారి దెబ్బతినే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి భూఆక్రమణదారులకు అడ్డుకట్ట వేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

కురుబలు అన్ని రంగాల్లో రాణించాలి

పోలేపల్లి లో ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు ఆవిష్కరణ కార్యక్రమం

బ్రహ్మసముద్రం నవంబర్ 9 ప్రభాతవార్త

కనకదాసు విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గం యువ నాయకుడు జితేంద్ర గౌడ కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని నియోజకవర్గం యువ నాయకుడు కేఎల్ జితేంద్ర గౌడ పిలుపు నిచ్చారు. శనివారం సాయంత్రం తన స్వగ్రామమైన బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లి గ్రామంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కురుబలు రాజకీయంగా, సామజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా ఎదగాలని అన్నారు. సమాజం లో మనం రానించాలంటే ముందుగా విద్యా లో రాణించాలన్నారు. విద్యా లో రాణించినప్పుడే మనం భవిష్యత్ లో ఎదుగగలం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కేఎల్ సోమశేఖర్, కేకే గౌడ, మహాత్మ, రమేష్, తిప్పేస్వామి, మైలరీ, మహేష్, ఆర్.ఎం.పి మంజు, మచప్ప, కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మెడలు వంచి ప్రైవేటీకరణను ఆపుదాం

- పోస్టర్ల ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

గుంతకల్లు, నవంబర్ 9 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

కూటమి ప్రభుత్వం మెడలు వంచి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపుదామని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఈ నెల 12న తలపెట్టిన నిరసనర్యాలీకి సంబంధించిన పోస్టర్లను ఆయనఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైవిఆర్‌మాట్లాడుతూ మెడికల్‌కళాశాలల ప్రైవేటీకరణకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని 15 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేపడుతున్న కోటి సంతకాల సేకరణకు ప్రజల నుండి అనుహ్య స్పందన లభిస్తోందన్నారు. ప్రజల పక్షాన తమ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. 12నఉదయం 10గంటలకు క్యాంప్ కార్యాలయంనుండి బయలుదేరి పొట్టిశ్రీరాములు సర్కిల్‌నుండి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆర్డీఒ కార్యాలయం వరకు పెద్దఎత్తున బైక్ ర్యాలీ ఉంటుందని ఆయన తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా శ్రేణులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా కార్యదర్శిగా శంకర్

హిందూపురం నవంబర్ 09 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య సత్యసాయి జిల్లా అదనపు కార్యదర్శిగా హిందూపురం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆదివారం మడకశిర పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కార్యదర్శిగా ఎంపికైన శంకరును సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ కు పలువురు అధికారులు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా ముగిసిన సత్యసాయి అఖండ భజన

పుట్టపర్తి రూరల్ నవంబర్ 9 ప్రభాతవార్త :

నారాయణ సేవలో పాల్గొన్న భక్తులు

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో అఖండ భజన కార్యక్రమం వైభవంగా ముగిసింది. సత్యసాయి ప్రశాంతి నిలయం నెలకొల్పినప్పటి నుండి నవంబర్ నెలలోని రెండవ శని, ఆదివారాలలో ఈ అఖండ భజన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం 6:00 నుండి ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు నిర్విరామంగా కొనసాగింది. ఈ భజన కార్యక్రమంలో సాయి సన్నిధిలో వేలాదిమంది విద్యార్థులు భక్తులు పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సత్యసాయి సంస్థలలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వీక్షణా పరికరాల ద్వారా ప్రదర్శించారు. ఈ అఖండ భజన కార్యక్రమంలో సత్యసాయి సంస్థలకు చెందిన వైట్ ఫీల్డ్, అనంతపురం ,ప్రశాంత నిలయం, క్యాంపస్లకు విద్యార్థులు పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం మహా మంగళహారతితో ఈ కార్యక్రమం వైభవంగా ముగిసింది. అనంతరం నారాయణ సేవా కార్యక్రమంలో భక్తుల పాల్గొన్నారు.

భక్తి గీతాలు ఆలపిస్తున్న సాయి విద్యార్థులు.

బైరవానితిప్ప ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి నిధుల విడుదలపై స్పష్టత ఇవ్వని నారా లోకేష్

స్వాతంత్ర సమరయోధుడు ఓబయ్య విగ్రహంపై టిడిపి ఫ్లెక్సీ

వైసిపి కార్యకర్తల ఆక్రమణలు మాత్రమే తొలగింపు

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కన్వీనర్ ఈడిగ సుధీర్ విమర్శ

కళ్యాణదుర్గం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :

వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న టౌన్ కన్వీనర్ సుధీర్

కళ్యాణదుర్గం ప్రాంత రైతుల జీవనాడి బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువల నిర్మాణం పై స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి నా విడుదలలో స్పష్టత ఇవ్వలేకపోయారని వైసిపి కళ్యాణదుర్గం మున్సిపల్ కన్వీనర్ ఈడిగా సుధీర్ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజకుమార్ అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాసు రాష్ట్ర పండుగ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనయుడు రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు బి టి పి కి శంకుస్థాపన చేస్తామని పూర్తి కూడా తామే చేస్తామని ప్రకటించడం మినహా ఆ ప్రాజెక్టు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించేందుకు అవసరమైన నిధుల విడుదలపై స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారని మండిపడ్డారు. ఇదిలా ఉండగా స్వాతంత్ర సమరయోధుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంబదూరు ఐ ఓబయ్య నిలువెత్తు విగ్రహంపై నారా లోకేష్ పర్యటన కోసం తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీని ఉంచడం స్వాతంత్ర సమరయోధుడిని అవమానించినట్లేనని పేర్కొన్నారు. ఓబయ్య కుమారుడుగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఆర్డిటి ఆసుపత్రి ఎదురుగా వైసిపి కార్యకర్తకు చెందిన హోటల్ షెడ్డును మున్సిపల్ కమిషనర్ కక్షపూరితంగానే తొలగించారని ఆరోపించారు. కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించింది వైసీపీ ప్రభుత్వంలోనేనని, రాజకీయాలకు అతీతంగా అందర్నీ ఆహ్వానించి అనంతపురంలో గొప్పగా చేసిన సంఘటన జిల్లా ప్రజలకు గుర్తుండే ఉంటుందని కురుబ సామాజిక వర్గ నాయకుడు మల్లికార్జున అన్నారు. అయితే ఒక పార్టీకి చెందిన వారు మాత్రమే ఆ మహనీయుని జయంతిని జరుపుకోవడం దురదృష్టకరమని, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కురుబ కులస్తులేనని వారిని ఆహ్వానించ కపోవడం దురదృష్టకరమన్నారు. అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు బయటికి రావడానికి భయపడ్డారని ఆరోపించడం బాధాకరమని అందుకు ఎవరు భయపడ్డారో నిరూపిస్తే తాము రాజకీయాలనుండి తప్పుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మన్న మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామచంద్ర, షేక్షావలి, జాకీర్, చరణ్ పాల్గొన్నారు.

వీఆర్‌వో చాణిక్యను అభినందించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

-రెవెన్యూ క్రీడల క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో 63 పరుగులు చేసిన చాణిక్య

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త

క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో 63 పరుగులు చేసిన అనంతపురం జిల్లా జట్టు విజయానికి దోహదపడిన వీఆర్‌వో చాబాలకు చెందిన చాణిక్యను అభినందిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన వీఆర్‌వో చాణిక్యను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అభినందించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవములో భాగంగా ఆదివారం కృష్ణా-అనంతపురం జిల్లా జట్ట మధ్య జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో చాణిక్య 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. దీంతో మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు చాణిక్యను అభినందించారు.

గొర్రెల దొంగల అరెస్ట్...రూ.1.92 లక్షల విలువైన గొర్రెలు స్వాధీనం

గుత్తి, నవంబర్ 9 ప్రభాతవార్త

నిందితులను అరెస్ట్ చేసిన దృశ్యం

గుత్తి మండలంలోని గొందిపల్లి గ్రామంలో ఇటీవల గొర్రెలను అపహరించిన సంఘటనలో నిందితులను సిఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్‌బాబు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 1.92 లక్షల రూపాయల విలువైన గొర్రెలను స్వాధీనపరుచుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గొందిపల్లి గ్రామంలో 6మందిరైతులకు చెందిన గొర్రెలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. అయితే ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. అందిన సమాచారంమేరకు గుత్తి శివారులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ వ్యవహారం బహిర్గతమైంది. కాగా నిందితులైన మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన నారాయణ, శ్రీనివాసులు అనే ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దాదాపు రూ.1.92లక్షల రూపాయల విలువైన గొర్రెలను స్వాధీనపరుచుకుని నిందితులను కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

కార్తీక మాసం ఉసిరిచెట్టుకు పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య సోదరులు

ఉసిరి చెట్టుకు పూజ చేస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం నవంబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని యస్.కోనాపురం దగ్గర శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి సమీపంలోని ఆర్యవైశ్యులు శ్రీ సద్గురు కుటుంబ సభ్యులు నామా నాగేంద్ర ప్రసాద్, నామా సత్యనారాయణ సోదరుల వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం కార్తీక వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉసిరి చెట్టుకు పుష్పాలతో అలంకరణ చేసి మహిళలు ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు తోటలోనే వివిధ రకాల పిండి వంటలు తయారు చేసి సహపంక్తి కార్తీక వనభోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యపెద్దలు, మహిళలు,సోదరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక దారి కోసం కలెక్టరేట్‌కు పాదయాత్ర

పుట్టపర్తి రూరల్ నవంబర్ 9 ప్రభాతవార్త :

పాదయాత్ర నిర్వహిస్తున్న కొర్లకుంట గ్రామస్తులు

దళితుల స్మశాన వాటిక దారి కోసం చిలమత్తూరు మండలం కొర్లకుంట గ్రామము నుండి దళిత యువకులు ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఆదివారం మామిళ్ళకుంట క్రాస్కు చేరింది . దేమికేతేపల్లి రాజేష్ తన సహాయ సహకారాల తో సోమవారం కలెక్టరేట్కు చేరనున్నారు. శుక్రవారం ఉదయం కొర్లకుంట స్మశాన వాటిక నుంచి ప్రారంభించిన వారి పాదయాత్ర శనివారం నాటికి 51 కిలోమీటర్లు దూరం ప్రయాణించి సాయంత్రం 7 గంటలకు శ్రీ సత్య దేవి గంటల మారెమ్మ దేవాలయం దగ్గర బస ఏర్పాటు చేసుకున్నట్లు వారు తెలిపారు. స్మశాన వాటిక దారి కోసం ప్రారంభించిన వారి పాదయాత్ర దేముకేతపల్లి, చిలమత్తూరు, కొడికొండ చెప్పోస్ట్, కోడూరు తోపు, శెట్టిపల్లి, బూదిలి, వరకు పాదయాత్ర సాగించి అక్కడ బస ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం శనివారం గుమ్మయగారిపల్లి క్రాస్, మందలపల్లి, కరావులపల్లి తాండ, పెడపల్లి, బత్తలపల్లి శ్రీ సత్య దేవి గంటల మారమ్మ దేవస్థానం వరకు పాదయాత్ర కొనసాగించారు. తిరిగి ఆదివారం తమ పాదయాత్రను శ్రీ సత్య దేవి గంటల మారెమ్మ దేవస్థానం నుండి 20 కిలోమీటర్ల మేర జగరాజుపల్లి, కప్పల బండ మీదుగా మామిళ్ళకుంట క్రాస్ చేరుకొని అక్కడ ఆర్డిటి కమ్యూనిటీ భవనములో బస చేశారు. సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం చేరుకుని అక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యను విన్నవించి పరిష్కారం కోరనున్నట్లు వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర, గోపాలకృష్ణ, నరసింహమూర్తి, రామాంజి, మూర్తి, నాగరాజు, లక్ష్మీపతి, గోపాల్, నరసింహప్ప, తిమ్మప్ప, చిన్నా దె ప్పతదితరులు పాల్గొన్నారు.

నేడు బసవనపల్లి పంచాయతీ నాయకులతో ఎమ్మెల్యే సమావేశం

అమరాపురం నవంబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని బసవనపల్లి పంచాయతీ కూటమి నాయకులతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు అమరాపురం మండల సింగల్ విండో అ

మైనార్టీ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ అనంతపురం, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనార్టీ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్‌డే-2025 ఈ నెల 11న మంగళవారం ఉదయం 9:30 గంటలకు టవర్‌క్లాక్ దగ్గర ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహంకు పూలమాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 11:00 గంటలకు రెవెన్యూ భవన్, కలెక్టర్ ఆఫీసులో డా.జ నాబ్‌మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ స్వతంత్ర సమరయోధుడు, భారత విద్యా వైజ్ఞానిక, కవి, రచయిత, జర్నలిస్టు, విద్యావేత్త, బహుభాష కోవిం దుడు, భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత చిత్రపటానికి పూలమాలలు ఆవిష్కరణ, పుట్టిన రోజు కార్యక్రమం నిర్వహిం చబడుతుంది. కావున జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం కమ్యునిటీ లీడర్లు, విద్యార్థులు, మేధావులు, విద్యా వేత్తలు, జిల్లా అధికారులు, అనంతపురం జిల్లాలోని అందరూ తరలి వచ్చి ఘనంగా జన్మదిన వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జి.రామసుబ్బారెడ్డి తెలిపారు.

జువెలరీ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎంపిక

అనంతపురం కల్చరల్, నవంబర్ 9 ప్రభాతవార్త

జువెలరీ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ సభ్యులు

అనంతపురం జిల్లా జ్యువెలరీ అసోసి యేషన్ నూతన కమిటీ సభ్యులను పాతూరు కార్యాల యంలో ఎంపిక చేసి ఆదివారం ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడ గా ఏఎం.శివప్రసాద్, అధ్యక్షునిగా గొంది జనార్ధన గుప్తా, ప్రధాన కార్యదర్శిగా జయం విశ్వనాథ్, కోశాధికారిగా అనిల్ అగర్వాల్, సహాయ కార్యదర్శిగా బద్రీనా థ్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇలియాస్, టివి సురేష్ బాబు, రంగా ఆచారి, సోమశేఖర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని బంగారు వ్యాపారస్తుల సమ స్యల పరిష్కారానికి అసోషియేషన్ కృషి చేస్తుందన్నారు. మిగిలిన కమిటీ సభ్యులను నియమిం చుకుని ముందుకు వెళ్తామని తెలిపారు.

పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులకు ఇన్విటేషన్ అందజేసిన తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి

వెడ్డింగ్ ఇన్విటేషన్‌ను అందజేస్తున్న తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి

రాప్తాడు, నవంబర్ 9 ప్రభాతవార్త

తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కూతురి ఈ నెల నవంబర్ 23న వివాహానికి రావాలంటూ రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మైదకూరు మాజీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డి, కడప మేయర్ సురేష్ బాబులకు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డిలను ఆహ్వానించారు. అయన వారివారి నివాసాలకు వెళ్లి వెడ్డి ంగ్ ఇన్విటేషన్ అందజేశారు. కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించాలని తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కోరారు.

నేత్రపర్వం... కోటిదీపోత్సవం

శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి

ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలగిస్తున్న భక్తులు

ఆత్మకూరు నవంబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరులో వెలసిన శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోడెత్తారు.ఆలయంలో కార్తీక ఆదివారాన్ని పురస్కరిం చుకొని కోటి దీపోత్సవాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం భక్తులతో నిండిపోయింది.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం ఆలయం ప్రాంగణంలో కోటి దీపోత్సవంలో భాగంగా భక్తులు దీపాలు వెలగించి తమ భక్తిని చాటారు. ఆలయ ప్రాంగణం దీపాలతో నిండిపోయింది.ఆలయ సిబ్బంది,స్థానిక పోలీ సులు భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించారు.

ఆకట్టుకున్న చిన్నారి అద్భుత ప్రదర్శన

తాడిపత్రిటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

చిన్నారిని అభినందిస్తున్న దృశ్యం

తాడిపత్రి అయాన్ త్వైక్వాం డో అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ - 100 ట్యూబ్‌లైట్ల బ్రేకింగ్ స్టంట్‌లో చిన్నారి యశస్విభారతి అద్భుతప్ర దర్శన అందరిని ఆకట్టుకుంది. ముందుగా ఈ ప్రత్యేక కార్యక్ర మాన్ని జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షులు శివయ్య, రూరల్ సిఐ శివగం గాధర్‌రెడ్డి, పెన్షనర్స్ సంఘ ప్రతినిధి సత్యప్రసాద్‌రెడ్డిలు ముఖ్య అతిథు లుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా చిన్నారి చూపించిన అద్భుత ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. చిన్న వయస్సులోనే శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత, నిరంతర సాధనతో ట్యూబ్ లైట్స్ బ్రేకింగ్ స్టంట్ చేయడం అంత సులువైన విషయం కాదని వారు అభినం దించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పద్మజ, రంగనాథ్‌లు అందించిన ప్రోత్సాహానికి గుర్తింపుగా అతిథులు చేతుల మీదుగా సన్మానం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ స్థాయి తైక్వాండో క్రీడాకారులు, తల్లిదండ్రులను కూడా ముఖ్యఅ తిథులు ఘనంగా సత్కరిం చారు. పిల్లల ప్రతిభను వెలికితీయడంలో తల్లిదండ్రుల మద్దతు, శిక్షకుల కృషి ప్రముఖ పాత్ర పోషించిందని నిర్వాహకులు తైక్వాండో సాయి పేర్కొన్నారు.

ప్రజా ఉద్యమం పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

కార్యక్రమంలో పాల్గొన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి, నాయకులు

తాడిపత్రిటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రజా ఉద్యమంకు సంబంధించిన పోస్టర్లను ఆది వారం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్థానిక వైసిపి కార్యాల యం వద్ద ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ నెల 12వతేదీన తలపెట్టి న ప్రజా ఉద్యయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత ఉద్యమ పతాక డాక్టర్ కత్తి పద్మారావు

- శ్రీవిమల స్మారక సాహిత్య జీవన సాఫల్య పురస్కారం రావడం సంతోషించ దగ్గ విషయం

- ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి

అవార్డులు అందుకుంటున్న దృశ్యాలు

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

శ్రీవిమల స్మారక సాహిత్య జీవన సాఫల్య పురస్కార ప్రధాన సభ ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ఆడిటోరియంలో వైభవోపేతంగా నిర్వహించారు. ప్రముఖ దళిత మేధావి, తత్వవేత్త డాక్టర్ కత్తి పద్మారావుకి బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కుల వివక్ష కలిగిన భారతీయ సమాజంలో చారిత్రక కాలం నుండి కుల రహిత సమాజం కోసం ఉద్యమ పోరాటాలు జరిగాయని తెలియజేశారు. ఈ క్రమంలో గౌతమ బుద్ధుని నుండి అంబేద్కర్ దాకా వర్ణ వివక్షకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలను ప్రస్తావించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తర్వాతనే దళిత కులాల అస్తిత్వ ఉద్యమ చైతన్యాన్ని ప్రోది చేసుకున్నాయని విశ్లేషించారు. అంబేద్కర్ భావజాలాన్ని లోతుగా అవగాహన చేసుకున్న డాక్టర్ కత్తి పద్మారావుని ఒక తత్వవేత్తగా అభివర్ణించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి భారత రాజ్యాంగం యొక్క ఫలాలను నేటి భారత సమాజం అనుభవించడానికి కారణం అంబేద్కర్ కృషి అని తెలియజేశారు. కుల రహిత సమాజానికి అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకాలని ప్రకటించారు. అంబేద్కర్ భావనా చైతన్యం వల్ల వామపక్ష ఉద్యమాలు కూడా క్రమంగా తగ్గుముఖం పట్టాయని, కత్తి పద్మారావు తమ సాహిత్యం ద్వారా, ఉపన్యాసాల ద్వారా, ఉద్యమాల ద్వారా దళితుల జాగృతికి తమ జీవితాన్ని అంకితం చేసినటువంటి వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమానికి ప్రధాన వక్త డాక్టర్ కోయి కోటేశ్వరరావు కత్తి పద్మారావు జీవితాన్ని సాహిత్యాన్ని వివరించారు. చుండూరు, కారంచేడు గ్రామాలలో దళితుల మీద జరిగిన దాడుల వల్ల కత్తి పద్మారావు ఆంధ్రప్రదేశ్‌లో దళిత ఉద్యమాన్ని ప్రారంభించారని ఆ ఉద్యమం వల్ల దళితులలో అస్తిత్వ స్పృహ కలిగిందని తెలియజేశారు. విశిష్ట అతిథి పిఎల్ఎన్ రెడ్డి భారతదేశంలో కుల నిర్మూలన జరగాల్సిన ఆవశ్యకతను నిరంతరం సాహిత్యం ద్వారానే చైతన్యం కలుగుతోందని చెప్పారు. అది సాహిత్యం యొక్క సామాజిక ప్రయోజనంగా చెప్పారు. పురస్కార ప్రదాత డాక్టర్ శాంతి నారాయణ విమల స్మారక సాహిత్య జీవన సాఫల్య పురస్కార ప్రదానం వెనకనున్న నేపథ్యాన్ని తెలియజేశారు. పీడితపక్షం వహించిన సాహిత్యాన్ని గౌరవించాలన్న లక్ష్యంతోనే పురస్కార ప్రధానం చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా కత్తి పద్మారావు పురస్కార ప్రధానాన్ని స్వీకరించడానికి పోయినందువల్ల ఆయన కొడుకు చేతన్‌కి పురస్కార ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డు తమ ఉద్యమ జీవితానికి స్ఫూర్తినిస్తుందని, మరింత బాధ్యతగా ఉద్యమించాల్సిన అవసరాన్ని తెలియజేస్తుందన్న కత్తి పద్మారావు సందేశాన్ని చేతన్ తెలియజేశారు. కార్యక్రమంలో తూముచెర్ల రాజారం, దాసరి ఆదినారాయణ, మధుర శ్రీ, అంకే శ్రీనివాస్, కొత్తపల్లి సురేష్ సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

అంబికా ఫౌండేషన్, దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేక జాబ్ మేళా

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న మహిళలకు అంబికా ఫౌండేషన్, దగ్గుపాటి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళల కోసం ప్రత్యే కంగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆయా ఫౌండేషన్ వారు తెలియ జేశారు. ప్రఖ్యాత కంపెనీ టాటా ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా మహిళల సాధికారతను దృష్టిలో ఉంచుకుని మన అనంతపురంలో ఈ జాబ్ మేళా నిర్వహించబడుతోంది. మహిళలకు స్థిరమైన ఉద్యోగం, భద్రమైన వాతావరణం, మంచి వేతనం కలిగిన అవకాశాలు లభించనున్నాయి. ఈ నెల 11న రుద్రంపేట బైపాస్‌లో మహర్షి వాల్మీకి భవన్‌లో ఉదయం 9 నుంచి నిర్వహించనున్నట్లు తెలియజేశారు. 10వ తరగతి / ఇంటర్మీడియట్ / డిప్లొమా / ఐటీఐ / డిగ్రీ పూర్తి చేసిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. ముఖ్యంగా తమ భవిష్యత్తు కోసం కష్టపడటానికి సిద్ధంగా ఉన్న యువ మహిళలు ఈ అవకాశాన్ని తప్పక వినియోగిం చుకోవాలి. జూనియర్ టెక్నీషియన్‌గా బెంగళూరుకి దగ్గరలో హోసూర్‌లో పని చేయాల్సి ఉంటుందన్నారు. జీతం రూ.19,128 కాగా నెట్ టేక్ హోమ్ 14,000లతోపాటు ఉచిత బస్ సౌకర్యం, ఉద్యోగస్థలానికి రాకపోకలు సులభంగా, రోజువారీ భోజనం టిఫన్/ కాఫీ/టీ స్నాక్స్ పూర్తిగా ఉచితం, ఉచిత నివాస సదుపాయం కంపెనీ తరఫున సురక్షితమైన వసతి, ఇఎస్ఐ, పిఎఫ్ సదుపాయం, భవిష్యత్తుకు భద్రత ఉంటుంది. ఈ ఉద్యోగానికి 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉన్న మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 81438 52543, 91219 73876లలో సంప్రదించాలని సూచించారు.

మెడికల్ కాలేజీలను కాపాడుకోవడమే లక్ష్యం

- వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

కోటి సంతకాల సేకరణ చేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

వైఎస్ఆర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

రాప్తాడు, నవంబర్ 9 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం మెడలు వంచి ప్రభుత్వ వైద్య కళాశాలలను కాపాడు కునేందుకు వైఎస్ఆర్‌సిపి చేస్తున్న పోరాటానికి ప్రజలంతా కలిసి రావాలని నియోజ కవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఓబులేష్, ఎంఆర్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నల రవికుమార్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ లక్ష్మమని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సిపి అధ్య క్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వం మెడి కల్ కళాశాలల ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆదివారం నియోజ కవర్గ కేంద్రమైన రాప్తాడులో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ మండల కన్వీనర్ లక్ష్మన్న ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించేందుకు ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసేందుకు రాష్ట్రంలో 17 నూతన మెడికల్ కాలేజీల ను తీసుకువ చ్చార ని వాటి నిర్మాణాలకు స్వీకారం చుట్టారని తెలిపారు. వాటిలో ఐదు మెడికల్ కాలేజీలు దాదాపు గా పూర్తయ్యాయని వాటిలో తరగతులు కూడా జరుగుతు న్నాయని చెప్పారు. ఈ మెడికల్ కాలేజీలన్ని పూర్తయితే రాష్ట్రంలోనే వేలాదిమంది నిరుపేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఉం టుందని తెలిపారు. లక్షలాదిమందికి ఉచితంగా వైద్య సేవలు అందు బాటులోకి వస్తాయని చెప్పారు. అయితే దురదృష్టవశాత్తు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అప్పటి నుంచి ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పిపిపి పేరుతో ప్రవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులకు అతి తక్కువ ధరకు మెడికల్ కాలేజీలను కట్టబెట్టడం వెనుక ఉన్న మతలబు ఏమిటో ప్రజలు గమనిస్తు న్నారని చెప్పారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే పేద బిడ్డలకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారు తుందని అన్నారు. నిరుపేద సామాన్య ప్రజలకు ఉచిత వైద్యం అందకుండా పోతుందని చెప్పారు. చంద్ర బాబు ప్రభుత్వానికి ప్రజలు మేలు కంటే కూడా పారిశ్రామి కవేత్తల ప్రయోజ నాలే ముఖ్యమని అందుకే ప్రైవేట్ జపం చేస్తున్నా రని విమర్శించారు. అసలు ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని నిర్వహణను ప్రైవేటు వ్యక్తులకు ఎలా అప్పగి స్తారో చెప్పాలని నిలదీశారు. కేవలం 5 వేల కోట్లు ఖర్చు పెడితే పూర్తయ్యే మెడికల్ కాలేజీలను నిర్మించడం చేతకాదని చెప్పడం కూటమి పాలకుల చేతకానిత నానికి నిదర్శనమని విమర్శించారు. ఈ విషయంపై ప్రజలు ఎక్కడి కక్కడ నిదదీయాలని సూచిం చారు. ఇప్పుడు ప్రభుత్వం మెడి కల్ కాలేజీ లను కాపాడుకోలేక పోతే భవిష్య త్తులో మన పిల్లలు జీవితాంతం బాధపడ తారని వారు చెప్పారు. మెడికల్ కాలేజీ లను ప్రభు త్వమే నిర్మించి, నిర్వహించాలని కోరుతూ వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, నియోజ వర్గంలోనే 6 మండలాల ఎస్సీ సెల్ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన సమాజమే లయన్స్‌క్లబ్ లక్ష్యం

- ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

- లయన్స్‌క్లబ్ ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన

కంటిచూపు మందగించిన వృద్ధురాలిని పరీక్షిస్తున్న డాక్టర్ షిఫ.

పామిడి, నవంబర్ 09 ప్రభాతవార్త

ఆరోగ్యకరమైన సమాజమే లయన్స్‌క్లబ్ లక్ష్యం అని ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం నందు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసు పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారు ఆదివారం ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ కంటి చూపు బాగుండటం ద్వారానే ఎవరికి వారు తమ పనులను సులువుగా చేసుకోగలరని కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే అన్నారు. పేదరికాన్ని పారద్రోల టమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లయన్స్‌క్లబ్ రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా కార్యదర్శి ఆవుల ప్రసాద్ మాట్లాడుతూ కంటిచూపు మానవ జీవిత గమ్యానికి మార్గాన్ని చూపిస్తుందన్నారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటి వారిని సేవా మార్గం వైపు నడిపిస్తున్నారని తెలియజేశారు. బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ షిఫ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ షిఫ కంటి చూపు మందగించిన 240 మం దిని పరీక్షించి అందులో 75 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశా రు. కంటి పరీక్షలను చేయిం చుకోవటానికి వచ్చిన ప్రజలతో శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం కిటకిటలాడగా లయ న్స్‌క్లబ్ ఉచిత కంటి మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన లభించి నట్లైంది. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ శాంతి ప్రియ, అధ్యక్షులు రఘు వీర్‌రావు, ప్రధాన కార్య దర్శి పట్రా శ్రీనివాసులు, ఉపా ధ్యక్షు లు జయరాం, ఆర్ఎంపీ గంగశేఖర్, దూదేకుల షేక్షావలి, పట్రా నరేష్‌కుమా ర్, అమర్నాథ్‌రెడ్డి, పట్రా రాజేష్, ముండే షేక్షావలి, బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి ఆర్గనైజర్ నీల శివశంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఐ వెంటనే హిందూ నేతలకు క్షమాపణ చెప్పాలి

మాట్లాడుతున్న రాధాకృష్ణ

తాడిపత్రిటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

సిఐ వెంటనే హిందూ నేతలకు క్షమాపణ చెప్పాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో అత్యధిక శాతం హిందువులు నివసించే ప్రాంతంలో అక్రమంగా ఒక చర్చి నిర్మాణం చేపట్టణం ద్వారా పేద హిందువులను మతమార్పిడి చేయదలచిన క్రైస్తవులను అక్కడున్న స్థానికులు అడ్డుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని తహశీల్దార్, మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లగా వారు చర్యలు తీసుకొని ఆ చర్చిపై నోటీసులు అతికించడం జరిగిందని తరువాత క్రైస్తవులు ఆ నోటీసులను చించివేసి ప్రార్థనలు కొనసాగిస్తున్నారన్నారు. అంబేద్కర్‌నగర్‌లో నివసిస్తున్న హిందువులు హిందూ నేతల వద్దకు వచ్చి ఎలాగైనా ఆ చర్చి నిర్మాణాన్ని ఆపండని దానికి మేము మద్దతుగా ర్యాలీ చేస్తామని ఈ ర్యాలీకి మీ మద్దతు తెలియచేయాలని కోరవడం జరిగిం దన్నారు. ఈ విషయంపై చర్చించడానికి పట్టణ సిఐ కానిస్టేబుల్‌ను పంపి ఇంటి వద్ద నుంచి రాధాకృష్ణను స్టేషన్‌కు పిలుచుకపోవడం జరిగిందన్నారు. స్టేషన్‌కు పది మంది విహెచ్‌పి, బిజెపి కార్యకర్తలు కలిసి సిఐని కలవడానికి వెళ్లగా సిఐ చాంబర్‌లో మమ్మ ల్ని ఒక దోషులుగా నిలబెట్టి వేలాది మంది తరలిరండి అని రాస్తావా. నీ బాడీ లాంగ్వేజ్ బాగాలేదు. నీ పద్ధతి మార్చుకో నేను అందరి మాదిరి కాదు అని కార్యకర్తలను దండించడం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఓవైసీకే చలానా రాసిన వాడిని, నీవెంత అని దుర్భాషలా డడం జరిగిందన్నారు. మేము ఏ తప్పు చేయకపోయినా సిఐ మమ్ములను దోషుల మాదిరి ఒక గంటసేపు స్టేషన్‌లో నిలబెట్టినందుకు బేషరతుగా సిఐ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐ బిజెపి కార్యకర్తలను హిందూ కార్యకర్తలను అవమానపరిచిన విషయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్య క్షులు పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షుడు రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసు లు దృష్టికి తీసుకెళ్లడం జరుగు తుందని ఆయన తెలియచేశారు.

ఆకులేడులో కోటి సంతకాల సేకరణ

కరపత్రాలను విడుదల చేస్తున్న వైసిపి నేతలు

శింగనమల, నవంబర్ 9 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ సూచనల మేరకు ఆదివారం మండల పరిధిలోని ఆకులేడు పంచాయితీలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు మల్లెల సుభాషిని పరిశీలకులు వెన్నపూస రామకృష్ణరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు మల్లెల రామాంజినేయులు, మదిరేపల్లి రవీంద్రరెడ్డి, గంగాధర్‌రెడ్డి, మల్లెల రమేష్, ఆదిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కె.మహేష్, బళ్లారి ఆంజినేయులు, ఈడిగ చలపతి, ఈడిగ పెద్దన్న, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపి నేత బాలరెడ్డికి ధైర్యం చెప్పిన ఆలూరు సాంబశివారెడ్డి

ఆరోగ్య వివరాలను తెలుసుకుంటున్న ఆలూరు సాంబ శివారెడ్డి

శింగనమల, నవంబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామం వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు ఆలూరు బాలరెడ్డి భార్య అనారోగ్యంతో బాధపడు తూ చికిత్స చేయించుకుని వచ్చి న విషయం తెలిసి ఆదివారం వారి ఇంటికి వైఎస్ ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాసంబశివారెడ్డి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యంగా ఉండాలని బాలరెడ్డికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎల్లూరు గోవర్ధన్‌రెడ్డి, ఎల్లూరు కిట్టురెడ్డి, కంచిరెడ్డి కోటేశ్వర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీకాళికాదేవి

శ్రీకాళి కాదేవి అమ్మవారిని అలంక రించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెం లో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారు ఆదివారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీకమా సం పురస్కరించుకుని ఉదయం అర్చ కులు వీరబ్రహ్మం ఆచార్యులు అమ్మ వారికి సుప్రభాతసేవ, పంచా మృతా భిషేకాలు, ప్రత్యేక పుష్పాల ంకరణ, మహా మంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

04ATP09_04ATP09.qxd 09-11-2025 PM 11:03 Page 1

రియల్ ఎస్టేట్ ముసుగులో ప్రభుత్వ ఆదాయానికి గండి..?

- 'రియల్ఎస్టేట్' కు అధికారుల అండదండలు పుష్కలం - అనుమతులు లేకున్నప్పటికీ పుట్టగొడుగుల్లా వెలుస్తున్న లే అవుట్లు - గ్రామాలకు పాకిన రియలెస్టేట్ సంస్కృతి చోద్యం చూస్తున్న అధికారులు

ఆత్మకూరు, నవంబర్ 09 ప్రభాతవార్త

రియల్ఎస్టేట్ ముసుగులో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోం దన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసా యేతర భూములుగా మారకముందే రియ లెస్టేట్ వ్యాపారులు ఎలాంటి అనుమతులు పొందకుండానే అక్రమ ంగా లేవుట్లు, నిర్మాణాలకు శ్రీకారం చూట్టతుండటమే ఇందుకు నిదర్శనం. 'రియలెస్టేట్'కు పుష్కలంగా అధికారుల అండదండలు ఉండటం కారణంగా భూముల్లో లే అవుట్లు పుట్టగొడుగు ల్లా పుట్టుకొ స్తున్నాయన్నది పలువురి వాధన. మామూళ్ళ మత్తులో జోగుతున్న అధికారులు డబ్బులు ముట్టచెబితే ఎలాంటి వాటికైనా అనాధికా రికంగా అనుమతులను మంజూరు చేస్తున్నట్లు తెలుస్తోంది. వ్యవసా య భూములను వ్యవయసాయేతర భూములుగా మార్చే క్రమంలో ప్రభు త్వానికి కన్వర్షన్ ఫీజులు చెల్లించకపోయినప్పటికీ ముందు మాకు సమర్పిం చాల్సింది సమర్పించండి మీ పనులు మీరు చేసుకోండని బాధ్యత కలిగిన పదవుల్లో ఉన్నటు వంటి అధికారులు తమ జేబులు నింపుకోవటానికే ప్రాధా న్యత నిస్తుండటం ఫలితంగా ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండి పడుతో ందన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. రియలేస్టేట్ సంస్కృతి గ్రామాలకు పాకుతున్నప్పటికీ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికా రులు చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. ఆత్మకూరు మండ లంలోని ఆత్మకూరు, వడ్డిపల్లి, పి.యాలేరు ఇతరత్ర ప్రాంతాల్లో ఎలాంటి అనుమ తులు లేకుండానే లే అవుట్లు వెలుస్తుండటం గమనార్హం. ఆత్మకూరు, వడ్డిపల్లి గ్రామా లుకు సమీపానలో గల అనంతపురం హైవే రోడ్డుకు,పి.యాలేరులో గ్రామానికి అతి సమీపాన గల వ్యవసాయ తోట సర్వే నెంబర్ 292లో 7.24 ఎకరాలును అహుడా అప్రూవల్‌గాని, పం చాయితీ అనుమతులుగాని లేకుండానే ప్లాట్లుగా మార్చి లబ్దిదారులకు అమ్ము డం జరుగుతుంది. వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములు గా మారకముందే సదరు భూముల్లో లే అవుట్లు వేస్తున్న రియలెస్టేట్ వ్యాపా రులు వాటిని అమాకయ ప్రజలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటుండగా వాటిని కొనుగోలు చేసిన వారం దరూ రిజిస్ట్రేషన్, గృహ నిర్మాణాల అను మతులు, బ్యాంకుల్లో రుణాలను పొందే క్రమంలో అనేక ఇబ్బందులు ఎదు ర్కొంటూ లబోదిబోమంటున్నారు. వ్యవ సాయ భూములను వ్యవసాయే తర భూములుగా మార్చి లే అవుట్లు వేసి క్రయ విక్రయాలు జరగాలంటే రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) సదరు భూములను పరిశీలించి ఉత్తర్వులను జారీ చేయాల్సి వుంది. ప్రభుత్వ నిబంధనలు ఏవి పాటించడం లేదని విమర్శనలు ఉన్నాయి.ఇలాంటి తత ంగమం ఏవీ లేకుండానే అనేక గ్రామా ల్లోని వ్యవసాయ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా పుట్ట గొడుగుల్లా లే అవుట్లు వెలిసినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందిం చకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైం దని ఆయాగ్రామాల ప్రజలు వాపోతున్నారు. భూములకు కన్వర్షన్ ఫీజులను కట్టించి ప్రభుత్వ ఆధాయాన్ని పెంచాల్సిన అధికార యంత్రాంగం ఆ ధిశగా ముందుకెళ్ళకుండా అలసత్వం వహిస్తుండటం పలు విమర్శలకు తావిస్తోంది. దీపమున్నప్పుడే ఇళ్ళు సర్దుకోవాలన్న సామెతను ఆదర్శంగా తీసుకున్న సంబంధిత అధికారులు 'రియలెస్టేట్'కు పుష్కలంగా అండదం డలం దిస్తుండటం.. రూ.లక్షల్లో చేతుల మార్పిడి జరుగుతుం డటం తో వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మార్చకముందే రియలెస్టే ట్ వ్యాపారులు అక్రమ లే అవుట్ల నిర్మాణాలకు శ్రీకారం చూడుతూ 'ఆడింది ఆట పాడింది పాట' అన్న చందంగా వ్యవహరిస్తూ ఎవరేమి చేసినా మాకెలా ంటి ఇబ్బంది లేదు అధికారులకు డబ్బులిచ్చామంటూ మండల కేంద్రంలోని టీ స్టాల్స్, హోటళ్ళ వద్ద బహిరంగంగా వాఖ్యానిస్తుండటం గమనించదగ్గ విషయం. ఇప్పటికైనా రెవెన్యూ అధికార యంత్రాంగం స్పందించి వ్యవసాయ భూములను వ్యవయసాయేతర భూములుగా మారకముందే ప్రభుత్వానికి కన్వర్షన్ ఫీజులు చెల్లించకుండా ఆత్మకూరు, వడ్డిపల్లి, పి.యాలేరు ఇతరత్ర గ్రామాల భూముల్లో వేసిన, వేస్తున్న లే అవుట్ల నిర్వాహకులపై చర్యలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆధాయాన్ని పెంచే దిశగా ముందుకెళ్తారా.. లేక షరా.. మామూలే.. అంటూ వ్యవహరిస్తారా.. అన్నది తేలాల్సి వుంది.

పి.యాలేరులో వ్యవసాయతోటలో వెలసిన వెంచర్

వ్యవసాయ భూమిలో నాటిన సర్వే రాళ్లు

ప్లాస్టిక్ రహిత అనంత కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

దగ్గుపాటి ఫౌండేషన్ చైర్మన్ దగ్గుపాటి అశ్రీత పిలుపు

అనంతపురం నవంబర్ 9 ప్రభాతవార్త

ప్లాస్టిక్ రహిత అనంత నగరం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని దగ్గుపాటి ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రిత పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలో దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒకేరోజు రికార్డు స్థాయిలో పదివేల చీర బ్యాగులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం టవర్ క్లాక్ వద్ద జరిగిన కార్యక్రమంలో దగ్గుపాటి అశ్రిత, డిస్కవరీ అనిల్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్ ఉచితంగా చీర బ్యాగులు అందజేస్తూ ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సూచించారు.ఈ సందర్భంగా దగ్గుపాటి ఆశ్రిత మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎవరూ వాడవద్దని విజ్ఞప్తి చేశారు. మానవాళికి ప్లాస్టిక్ అన్నది ఒక ప్రమాదకారిగా మారిందని.. దీని నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. దగ్గుపాటి ఫౌండేషన్ తరపున తమవంతుగా ఒకే రోజులో 9 గంటల్లో 9999 బ్యాగులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 4గంటల్లోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నా మని చెప్పారు. ప్రజల సహ కారం లేకుండా ప్లాస్టిక్ నిర్మూ లన సాధ్యం కాదని.. ఇందు కోసం ప్రజల అవగాహన కలిగి ఉండాలని సూచించా రు. డిస్కవరీ అనిల్ మాట్లా డుతూ 4 నెలల క్రితం ఈ కార్యక్రమాన్ని ప్రారంభి ంచా మని.. ఇప్పటికే 51 వేల బ్యా గులు అందజేసిన ట్లు తెలిపా రు. ఇవాళ ఒక్కరోజే 140 మంది టైలర్లను ఏర్పాటు చేసి పదివేల బ్యాగులు అందజే స్తున్నట్లు తెలిపారు. భవానీ రవికుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీ యమన్నారు.

బ్యాగులను పంపిణీ చేస్తున్న దగ్గుపాటి ఫౌండేషన్ చైర్మన్ అశ్రీత

నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 9 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నేడు అనగా సోమవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంత పురం , శ్రీ సత్య సాయి జిల్లా,తి రుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యలను ఆయా ప్రాంతాల్లో సాంకేతిక అంశాలను పరిగణలోనికి తీసుకుని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ సదవకాశాన్ని విద్యుత్తు విని యోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు 1912 లేదా 1800425 155333కు కాల్ చేయడం లేదావాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో ఏపీఎస్పీ డీసీ ఎల్ సిఎండి శివ శంకర్

పిపిపి విధానంతో పేదలకు తీరని నష్టం

- వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 9 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ క ళాశాలలను పిపిపి ప్రైవేట్‌కు అప్పగిస్తే పేదలకు తీరని నష్టం చేకూరుతుందని యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీలోని తపోవనం నాగలకట్ట ప్రాంతంలో ఆదివారం ప్రజల నుంచి సంతకాల సేకరణను చేపట్టా రు. ఇంటింటికీ వెళ్లి పిపిపి విధానం వల్ల ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిం చారు. ఈ సందర్భంగా వైసిపి యువజన విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు వైద్య సేవలతోపాటు పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో వైసిపి పాలనలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. కోవిడ్ తర్వాత మూడేళ్ల పాలనలో ఐదు మెడికల్ కళాశాలలను పూర్తి చేయడంతోపాటు అందుబా టులోకి కూడా తీసుకొచ్చారన్నారు. మరో రెండు కళాశాలలు నిర్మాణాలు దాదాపు పూర్తికాగా 10 మెడికల్ కళాశాలలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్.జగన్‌పై కక్షతో పిపిపి విధానంలో ప్రభుత్వ మెడి కల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయ త్నం చేయడం సరైంది కాదన్నారు. పిపిపి విధానా నికి వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజ ల నుంచి అనూహ్య స్పందన లభిస్తోం దన్నారు. ప్రజా వ్యతిరేక తను గమ నించైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మారు చ్కోవాలని ఆయన సూచించారు. కార్య క్రమంలో వైసిపి సీనియర్ నేతలు పురుషో త్తంరెడ్డి, రామాంజులు రెడ్డి, మనోజ్‌కు మార్‌రెడ్డి, బషీర్, లక్ష్మినారాయణ, రాంభూపా ల్‌రెడ్డి, పుల్లా రెడ్డి, నాగార్జున, కాంతారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రామలింగారెడ్డి, హనుమంతరెడ్డి, స్టోర్ కుళ్లారెడ్డి, బాబయ్య, సుబ్బారెడ్డి, గంగరాజు, గణేష్, కేశవ, ప్రసాద్, బాషా, చంద్రమోహన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న వైసిపి నేతలు

సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు ప్రభుత్వ ఆస్తులను తెగనమ్ముతున్నారు..!

-ఆరోగ్యశ్రీను సైతం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే కుట్ర జరుగుతోంది -రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై కేంద్ర వైఖరి స్పష్టం చేయాలి - జీరో వెయికెన్సీ విధానంతో జగన్ వైద్యరంగంలో 50వేల ఖాళీలను భర్తీ చేశారు -వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ల విడుదలతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - 12న నియోజకవర్గ కేంద్రంలో జరిగే నిరసన ర్యాలీలో అందరూ పాల్గొనాలని పిలుపు

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త

సంపద సృష్టిస్తా ప్రజలకు పంచుతానన్న ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు నేడు ప్రభుత్వ ఆస్తులను తెగనమ్ముతున్నారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శిం చారు. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృ త్వంలో వైఎస్సార్‌సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా ఈనెల 12వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో జరుగనున్న వైఎస్సార్‌సీపీ నిరసన ర్యాలీ వాల్ పోస్టర్లను ఆదివారం ఆయన పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయ ంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ డబ్బుతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అమ్ముతుండటంపై ప్రజ లు చంద్రబాబుపై దుమ్మెత్తిపోస్తున్నారన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీ లు, ఆనుబంధంగా ఆసు పత్రులు ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున ఉండటంవల్ల ఎంతో ప్రయోజనం చేకూరి ప్రజారోగ్యం మెరుగుపడుతుం దన్నారు. అందుకే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంను ఒప్పించి 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రంలో నిర్మాణం చేపట్టారని ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా కూడా ఉందన్నారు. వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వంలోనే 5 మెడికల్ కాలేజీల్లో తరగతులు కూడా ప్రారం భమయ్యాయని అదే ప్రభుత్వం ఉండి ఉంటే మిగిలిన కాలేజీలు కూడా పూర్తి అయి వేలాది మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చేవన్నారు. వై.ఎస్. జగన్మో హన్‌రెడ్డి జీరో వెయికెన్సీ విధానం ద్వారా రాష్ట్రంలో వైద్యరంగంలో 50వేల ఖాళీలను భర్తీ చేశారని కొనియాడారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణపై కూటమిలో భాగస్వా మి అయిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఇతర పార్టీలు తమ వైఖరిని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యశ్రీను సైతం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీ లకు ఇచ్చేందుకు కుట్ర చేస్తున్నా రని విమ ర్శించారు. ప్రజారోగ్య ం, మెడికల్ కాలేజీలు మా హ క్కు అన్న నినాదంతో ప్రజలందరూ ఉద్య మంలో భాగస్వాములు కావాలని వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సి.పి.వీరన్న, ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్ కుమార్, వైస్ ఎంపీపీ, పార్టీ పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు జి.ఎర్రిస్వామిరెడ్డి, సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.బసవరాజు, మాజీ ఎంపీపీ ఏ.సి. ఎర్రిస్వామి, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కౌడికి గోవిందు, నాయకులు హావళిగి భరత్‌రెడ్డి, డిష్ సురేష్, ఈశ్వర్‌బాబు, కమ్మటి రామాంజినేయులు, పచ్చిరవి, చిన్నభీ మా, జోగి విజయ్, రాకెట్ల నాగరాజు, కురుబ ప్రకాష్, బి.ఆసీఫ్, పి.శర్మన్, వేమయ్య, ధనుంజయ, గందోడి మారే ష్, బెలగల్ షమ్ము, వడ్డే ఆంజినేయులు, డ్రైవర్ స్ కాలనీ రాజు, నరేష్, అంగదాల అంజి, రామకృష్ణ, మల్లి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

మానవత్వం చాటుకున్న నిత్య సురభి ట్రస్టు తెలంగాణ వాసికి నిత్యావసర సరుకులు పంపిణీ

అనంతపురం సిటీ, నవంబర్ 9 ప్రభాతవార్త

పేదలకు ఆపన్నులకు అండగా నిలుస్తున్న నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ మరోమారు మానవత్వాన్ని చాటుకుని తెలంగాణ వాసికి నిత్యావసర వస్తువులను అందించారు. నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నిర్మల కుమారి ఆధ్వర్యంలో కరీం నగర్ జిల్లా జిమ్మిగుట్ట మండల కేంద్రానికి చెందిన రాజు అనే భవన నిర్మాణ కార్మికుడు ప్రమాద వశాత్తు గాయపడి ఇంటి వద్దే ఉంటున్నాడన్నారు. వారి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉండటంతో నిత్య సురభి ట్రస్టు సేవలను తెలుసుకుని తమను సంప్రదించారన్నారు. దీంతో తాము అక్కడికి వెళ్లి వారి కుటుంబ పరిస్థితిని గమనించి రెండు నెల లకు అవసరమైన నిత్యవసర వస్తువులను అందించడం జరిగిందన్నారు. సుదూర ప్రాంతం నుం చి వచ్చి తనకు నిత్యా వసర వస్తువులు అందిం చడం పట్ల బాధిత కు టుంబీకులు ఆనందా న్ని వ్యక్తం చేశారు. పేదలకు సాయం అవసరమైన వారికి నిత్య సురభిట్రస్టు అండగా ఉంటుందని నిర్మలకుమారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్ర మంలో ట్రస్టు సెంట్రల్ రిసోర్స్ పర్సన్ కాకతీయ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆకట్టుకున్న "పూర్వ విద్యార్థుల కలయిక

నల్లమాడ నవంబర్ 09 ప్రభాతవార్త,

నల్లమాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యానభ్యసించిన 2001 02 బ్యాచుకు చెందిన పూర్వ విద్యార్థుల కలయిక ఆది వారం ఆకట్టుకుంది. తాము చదువు కున్న పాఠశాలలో 23 సంవత్సరాల తరువాత కలుసుకొని, ఒకరినొకరు తమ మనో భావాలను ఆప్యాయంగా పంచుకున్నారు. పాఠశాల విద్య తర్వా త వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారు సైతం పూర్వ విద్యా ర్థుల సమ్మేళన కార్యక్రమానికి రావడంతో నల్లమాడ పాఠశాల ఆవరణంలో పండగ వాతావర ణం నెలకొంది. పూర్వ విద్యార్థులే కాకుండా వారి పిల్లలు, గురువులతో కలిసి అందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడుతూ చదువుకున్న సమయంలో పాఠశాలల్లోని ఆనాటి జ్ఞాపకాలను 23 సంవ త్సరాల తర్వాత అందరితో కలిసి ఎవరు వేసుకోవడం దేవుడు ఇచ్చిన దేవుడిచ్చిన వరమన్నారు. ప్రస్తుత విద్యా విధానం కృత్రిమంగా, యాంత్రికం గా మారిం దని వారు ఆవేదన చెందారు. విద్యార్థుల భవిష్యత్తు, పాఠశాల గురువులు పైనే ఉండదని, ఆ బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉంటుంద న్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు ఉపాధ్యా యు లు లక్ష్మన్న, జయరాం రెడ్డి, రమాదేవి, రామాంజనేయులు , పోతిరెడ్డి, సన్మానం చేసి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యా ర్థులు ప్రజాపతి, దుద్దుకుంట శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, మదన్ విజయ్ కుమార్ నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి, పాలెం కిరణ్, రమేష్ నాయక్, రాందాస్ నాయక్, నాగేంద్ర,, మనీ, సురేఖ, సృజన, రోహిణి, అనిత, వేదమని తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక

గురువులను సన్మానిస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులు

రాష్ట్రస్థాయి తైక్వాడో పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

అనంతపురం సిటీ, నవంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి తైక్వాడో పోటీలకు జిల్లా జట్టును ఆదివారం ఎంపిక చేసినట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శాంతరాజ్ పేర్కొన్నారు. కాకినాడలో నవంబర్ 14 నుంచి 26 వరకు రాష్ట్రస్థాయి తైక్వాడో పోటీలు జరగనున్నాయన్నారు. రాష్ట్రస్థాయి 39వ సబ్ జూనియర్ 8వ క్యాడెట్ 41వ సీనియర్ తైక్వాడో కొరిగి, కూంసే పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఛాంపియన్ తైక్వాడో అకాడమీలో జట్టును ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు రామాంజి, తులసి, రాజేష్, శ్రీకాంత్, యోగానంద, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాడో పోటీలకు ఎంపికైన జిల్లా జట్టు

కురేష్ పోటీలలో ఆల్ రౌండ్ ఛాంపియన్ షిప్‌గా నిలిచిన అనంత క్రీడాకారులు

అనంతపురం సిటీ, నవంబర్ 9 ప్రభాతవార్త

ఏపి ఎఫ్‌జిఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్-14, 17, 19 కురేష్ ఛాంపియన్ షిప్ పోటీలలో అనంతపురం క్రీడాకారులు అత్యంత ప్రతిభను కనబరిచి, ఐదు విభాగాలలో ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు. మాంటిస్సోరి ఎలైట్ పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కురేష్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీలలో అండర్-14, 17 బాలురు, బాలికల విభాగంతోపాటు అండర -19 విభాగం లో ఆల్ రౌండ్ ఛాంపియన్ షిప్‌ను అనంతపురం క్రీడాకారులు సాధించారు. అండర్-19 బాలుర విభాగంలో చిత్తూరు క్రీడాకారులు కైవసం చేసుకుంది. క్రీడాకారులకు డివైఇఓ మలా ల్లారెడ్డి, మాంటిస్సోరి ఎలైట్ కరస్పాండెంట్ భరత్ షీల్డ్‌ను అందించారు. కార్యక్రమంలో ఎఫ్‌జిఎఫ్ కార్యదర్శిలు శ్రీని వాసులు, శకుంతల, లక్ష్మినా రాయణ, సుహాసిని, శ్రీనివా స్‌రెడ్డిలతోపాటు పలువురు పిడిలు పాల్గొన్నారు.

కురేష్ ఛాంపియన్ షిప్ పోటీలలో విజేతలతో ఎస్‌జిఎఫ్ సిబ్బంది

పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో దగ్గుపాటి కుటుంబం

అనంతపురం నవంబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యులు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంపనూరు సుబ్రహ్మణ్యే శ్వరస్వామి సేవలో గడిపా రు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబ సభ్య లతో కలిసి ఆలయానికి వెళ్లారు. అర్చకులు ,అధికారులు ఆలయ మర్యా దలతో స్వాగతం పలికారు. సుబ్రమణ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం లోని శ్రీ మంజునా థస్వామి, పార్వతి అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఆలయ పండితులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుం బసభ్యులకు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించారు.

పంపనూరు సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

రాష్ట్రస్థాయికబడ్డీపోటీలలో మూడవస్థానం సాధించిన సత్యసాయి జిల్లా జట్టు

ధర్మవరం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

కడపజిల్లా పులివెం దుల లో ఈనెల 7వతేదీ నుంచి 9వతేదీ వరకు జరి గిన 35వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీ లలో సత్యసా యిజిల్లా బాలి కల కబడ్డీ జట్టు మూడవస్తా నా న్ని కైవసం చేసుకున్నట్టు కబడ్డీకోచ్‌లు పృథ్వీ, నగం నరసింహులు తెలిపారు. ఈ పోటీలలో 26 జిల్లాల జట్లతల పడగా సత్య సాయిజిల్లా బాలికలజట్టు కబడ్డీలో తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో మూడవస్థానం సాదించడం వారు సంతోషకరమన్నారు.దీంతో బీజేపీ నియో జకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, విశ్వ నాథ్ చౌదరి, సత్యసాయిజిల్లా సెక్రటరీ సుహాసిని, కోచ్‌లు అభినందించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలలో గెలుపొందిన సత్యసాయిజిల్లా జట్టు

న్యూఢిల్లీలోని యశోభూమిలో, 2025 జాతీయ అర్బన్ కాన్క్లేవ్‌లో ("సుస్థిర పట్టణ అభివృద్ధి మరియు పాలన" అనే అంశంపై) పాల్గొన్న అనంతపురము నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి

నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 9 ప్రభాతవార్త

బద్వేల్ డిసిసి బ్యాంకు చైర్మన్ సూర్యనారా యణరెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆదివారం హిందూపురం పార్లమ